# యెహెజ్కేలు 3వ అధ్యాయము

మరియు ఆయన నాతో ఈలాగు సెలవిచ్చెను– నరపుత్రుడా, నీకు కనబడినదానిని భక్షించుము, ఈ
గ్రంథమును భక్షించి ఇశ్రాయేలీయుల యొద్దకు పోయి వారికి ప్రకటన చేయుము. 2 నేను నోరు తెరువగా
ఆయన ఆ గ్రంథము నాకు తినిపించి –3 నరపుత్రుడా, నేనిచ్చుచున్న యీ గ్రంథమును ఆహారముగా తీసికొని
దానితో నీ కడుపు నింపుకొనుమని నాతో సెలవియ్యగా నేను దాని భక్షించితిని; అది నా నోటికి తేనెవలె మధురముగా
నుండెను. 4 మరియు ఆయన నాతో ఈలాగు సెలవిచ్చెను– నరపుత్రుడా, నీవు బయలుదేరి ఇశ్రాయేలీయుల
యొద్దకు 5 పోయి నా మాటలు వారికి తెలియజెప్పుము. 5 నీవు గ్రహింపలేని ఏసమాటలు పలుకు జనులయొద్దకు
కాదు ఇశ్రాయేలీయుల యొద్దకే నిన్ను పంపుచున్నాను. 6 నీవు గ్రహింపలేని ఏసమాటలు పలుకు అన్యజనులయొద్దకు
నిన్ను పంపుటలేదు, అట్టివారి యొద్దకు నేను నిన్ను పంపిన యెడల వారు నీ మాటలు విందురు. 7 అయితే
ఇశ్రాయేలీయులందరు సిగ్గుమాలిన వారును కఠిన హృదయులునై, నేను చెప్పిన మాటల నాలకింపనొల్లక యున్నారు
గనుక నీ మాటలు విననొల్లరు. 8 ఇదిగో వారి ముఖమువలెనే నీ ముఖమును కఠినమైనదిగా నేను చేసెదను, వారి
నుదురువలెనే నీ నుదురును కఠినమైనదిగా చేసెదను. 9 నీ నుదురు చెకుముకి రాతికంటె కఠినముగా ఉండు
వజ్రమువలె చేసెదను; వారికి భయపడకుము, వారందరు తిరుగుబాటు చేయువారైనను వారిని చూచి జడియకుము.
10 మరియు నరపుత్రుడా, చెవియొగ్గి నేను నీతో చెప్పుమాటలన్నిటిని చెవులార విని నీ మనస్సులో ఉంచుకొని 11
బయలుదేరి చెరలోనున్న నీ జనులయొద్దకు పోయి యీ మాటలు ప్రకటింపుము, వారు వినినను వినకపోయినను
ప్రభువైన యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడని చెప్పుమని ఆయన నాతో సెలవిచ్చెను. 12 అంతలో ఆత్మ
నన్నెత్తికొనిపోగా – యెహోవా ప్రభావమునకు స్తోత్రము కలుగునుగాక అను శబ్దమొకటి ఆయనయున్న స్థలము
నుండి ఆర్భాటముతో నా వెనుక పలుకుట నేను వింటిని. 13 మరియు ఆ జంతువుల రెక్కలు ఒకదానికొకటి
తగులుట వలన కలుగు చప్పుడును వాటి ప్రక్కనున్న చక్రముల ధ్వనియు గొప్ప సందడి జరుగు చున్నట్లుగా నాకు
వినబడెను. 14 ఆత్మ నన్నెత్తి తోడుకొనిపోగా నా మనస్సునకు కలిగిన రౌద్రాగ్నిచేత బహుగా వ్యాకులపడుచు
కొట్టుకొని పోయినప్పుడు, యెహోవా హస్తము నామీద బలముగా వచ్చెను. 15 నేను కెబారు నది దగ్గర తేలాబీబు
అను స్థలమందు కాపుర ముండు చెరపట్టబడిన వారియొద్దకు వచ్చి, వారు కూర్చున్న స్థలమందు కూర్చుండి
యేమియు చెప్పకయు కదలకయు నున్నవాడనై యేడు దినములు వారి మధ్యనుంటిని. 16 ఆ యేడు దినములు
జరిగిన తరువాత యెహోవా వాక్కు నాకు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను 17 – నరపుత్రుడా, ఇశ్రాయేలీయులకు
కావలిగా నేను నిన్ను నియమించియున్నాను, కాబట్టి నీవు నా నోటిమాట ఆలకించి నేను చెప్పినదానిని బట్టి
వారిని హెచ్చరిక చేయుము. 18 అవశ్యముగా నీవు మరణమవుదువని నేను దుర్మార్గునిగూర్చి ఆజ్ఞ ఇయ్యగా నీవు
అతనిని హెచ్చరిక చేయకయు, అతడు జీవించునట్లు తన దుర్మార్గతను విడిచి పెట్టవలెనని వానిని హెచ్చరిక
చేయకయు నుండిన యెడల ఆ దుర్మార్గుడు తాను చేసిన దోషమునుబట్టి మరణమవునుగాని అతని రక్తమునకు
నిన్ను ఉత్తరవాదిగా ఎంచుదును. 19 అయితే నీవు దుర్మార్గుని హెచ్చరిక చేయగా అతడు తన దుర్మార్గత నుండి
దుష్క్రియలనుండియు మరలని యెడల అతడు తన దోషమునుబట్టి మరణమవునుగాని నీవు (ఆత్మను)

తప్పించుకొందువు. 20 మరియు నీతిగలవాడు తన నీతిని విడిచి దుర్నీతిని అనుసరించినందున నేను అతని
ముందర అభ్యంతరము పెట్టగా అతడు మరణమగును నీవు అతనిని హెచ్చరిక చేయని యెడల పూర్వము తాను
చేసిన నీతి జ్ఞాపకమునకు రాకుండ అతడు తన దోషమునుబట్టి మరణమవును, అయితే అతని ప్రాణవిషయములో
నిన్ను ఉత్తరవాదిగా ఎంచుదును. 21 అయితే– పాపము చేయవలదని నీతిగల వానిని నీవు హెచ్చరిక చేయగా
అతడు హెచ్చరింపబడి పాపము చేయక మానిన యెడల అతడు అవశ్యముగా బ్రదుకును, నీ మట్టుకు నీవును
(ఆత్మను) తప్పించుకొందువు. 22 అక్కడ యెహోవా హస్తము నామీదికి వచ్చి, –నీవు లేచి మైదానపు భూమికి
వెళ్లుము, అక్కడ నేను నీతో మాటలాడుదునని ఆయన నాకు సెలవిచ్చెను. 23 నేను లేచి మైదానపు భూమికి
వెళ్లగా, కెబారునది దగ్గర యెహోవా ప్రభావము నాకు ప్రత్యక్షమైనట్టు ఆయన ప్రభావము నిలువబడి నాకు
ప్రత్యక్షమాయెను. 24 నేను నేలను సాగిలపడగా ఆత్మ నాలో ప్రవేశించి నన్ను చక్కగా నిలువబెట్టిన తరువాత
యెహోవా నాతో మాటలాడి ఈలాగు సెలవిచ్చెను– 25 నరపుత్రుడా, వారు నీమీద పాశములువేసి వాటితో నిన్ను
బంధింపబోవుదురు గనుక వారియొద్దకు వెళ్లక యింటికిపోయి దాగియుండుము. 26 వారు బహుగా తిరుగుబాటు
చేయువారు గనుక నీవు మౌనివై వారిని గద్దింపక యుండునట్లు నేను నీ నాలుక నీ అంగిటికి అంటుకొనజేసెదను. 27
అయితే నేను నీతో మాటలాడి నీ నోరు తెరచెదను, వారు తిరుగుబాటు చేయువారు గనుక నీవు వారియొద్దకు
పోయి– వినువాడు వినునుగాక విననొల్లనివాడు విననొల్లకయుండును గాక అని ప్రభువగు యెహోవా
సెలవిచ్చుచున్నాడని వారితో చెప్పవలెను.

# Ezekiel 3

[1]Moreover he said unto me, Son of man, eat that thou findest; eat this roll, and go speak unto the house of Israel.

[2]So I opened my mouth, and he caused me to eat that roll.

[3]And he said unto me, Son of man, cause thy belly to eat, and fill thy bowels with this roll that I give thee. Then did I eat it; and it was in my mouth as honey for sweetness.

[4]And he said unto me, Son of man, go, get thee unto the house of Israel, and speak with my words unto them.

[5]For thou art not sent to a people of a strange speech and of an hard language, but to the house of Israel;

[6]Not to many people of a strange speech and of an hard language, whose words thou canst not understand. Surely, had I sent thee to them, they would have hearkened unto thee.

[7]But the house of Israel will not hearken unto thee; for they will not hearken unto me: for all the house of Israel are impudent and hardhearted.

[8]Behold, I have made thy face strong against their faces, and thy forehead strong against their foreheads.

9 As an adamant harder than flint have I made thy forehead: fear them not, neither be dismayed at their looks, though they be a rebellious house.

10 Moreover he said unto me, Son of man, all my words that I shall speak unto thee receive in thine heart, and hear with thine ears.

11 And go, get thee to them of the captivity, unto the children of thy people, and speak unto them, and tell them, Thus saith the Lord GOD; whether they will hear, or whether they will forbear.

12 Then the spirit took me up, and I heard behind me a voice of a great rushing, saying, Blessed be the glory of the LORD from his place.

13 I heard also the noise of the wings of the living creatures that touched one another, and the noise of the wheels over against them, and a noise of a great rushing.

14 So the spirit lifted me up, and took me away, and I went in bitterness, in the heat of my spirit; but the hand of the LORD was strong upon me.

15 Then I came to them of the captivity at Telabib, that dwelt by the river of Chebar, and I sat where they sat, and remained there astonished among them seven days.

16 And it came to pass at the end of seven days, that the word of the LORD came unto me, saying,

17 Son of man, I have made thee a watchman unto the house of Israel: therefore hear the word at my mouth, and give them warning from me.

18 When I say unto the wicked, Thou shalt surely die; and thou givest him not warning, nor speakest to warn the wicked from his wicked way, to save his life; the same wicked man shall die in his iniquity; but his blood will I require at thine hand.

19 Yet if thou warn the wicked, and he turn not from his wickedness, nor from his wicked way, he shall die in his iniquity; but thou hast delivered thy soul.

20 Again, When a righteous man doth turn from his righteousness, and commit iniquity, and I lay a stumbling-block before him, he shall die: because thou hast not given him warning, he shall die in his sin, and his righteousness which he hath done shall not be remembered; but his blood will I require at thine hand.

21 Nevertheless if thou warn the righteous man, that the righteous sin not, and he doth not sin, he shall surely live, because he is warned; also thou hast delivered thy soul.

22 And the hand of the LORD was there upon me; and he said unto me, Arise, go forth into the plain, and I will there talk with thee.

23 Then I arose, and went forth into the plain: and, behold, the glory of the LORD stood there, as the glory which I saw by the river of Chebar: and I fell on my face.

24Then the spirit entered into me, and set me upon my feet, and spake with me, and said unto me, Go,
shut thyself within thine house.

25But thou, O son of man, behold, they shall put bands upon thee, and shall bind thee with them, and
thou shalt not go out among them:

26And I will make thy tongue cleave to the roof of thy mouth, that thou shalt be dumb, and shalt not
be to them a reprover: for they are a rebellious house.

27But when I speak with thee, I will open thy mouth, and thou shalt say unto them, Thus saith the
Lord GOD; He that heareth, let him hear; and he that forbeareth, let him forbear: for they are a
rebellious house.